## వృత్తి నైపుణ్యాలపైనా దృష్టి పెట్టాలి

నల్లకుంట: దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ(డీడీసీఓపీ) కళాశాల 20వ స్నాతకోత్సవం ఉత్సాహభరితంగా సాగింది. నల్లకుంట దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆస్పత్రి రీసెర్చ్ సెంటర్(డీడీహెచ్ఆర్‌సీ) ఆడిటోరియంలో గురువారం జరిగిన స్నాతకోత్సవాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారులు చక్రపాణి, ఐవీఆర్ కృష్ణారావుతో కలిసి ఏపీ విశ్రాంత ముఖ్య కార్యదర్శి డాక్టర్ మోహన్ కందా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీపీటీ పూర్తి చేసిన సుమారు 40 మంది విద్యార్థులకు పట్టాలు అందించారు. అనంతరం మోహన్ కందా మాట్లాడుతూ.. ఫిజియోథెరపీ కోర్సుకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. విద్యార్థులు చదువుతో


అతిథులు, అధ్యాపకులతో విద్యార్థులు

పాటు వృత్తి నైపుణ్యాలపై దృష్టి సారించాలని చెప్పారు. కార్యక్రమంలో డీడీఎంఎస్ అధ్యక్షురాలు ఎస్.ఉషా రెడ్డి, డీడీసీఓపీ కార్యదర్శి లక్ష్మి సుందరి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఛాయాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలపై వివక్ష చూపించొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చందన

కవాడిగూడ: బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని సెంట్రల్ జోన్ మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్పీ చందన పేర్కొన్నారు. గురువారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని అప్సా స్వచ్ఛంద సంస్థ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో దోమలగూడ గగన్‌మహల్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ చందన మాట్లాడుతూ.. ఆడపిల్లలపై ఎవరూ వివక్ష చూపరాదని సూచించారు. కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ డాక్టర్ వరలక్ష్మి, అప్సా సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్, పాఠశాల హెచ్ఎం డాక్టర్ ప్రమోదిని, అనంత లక్ష్మి, పరమేశ్వర్, అప్సా ప్రతినిధి లావణ్యతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బ్యాలెట్ పద్ధతి అనుసరించాలి

కవాడిగూడ: రాబోయే పార్లమెంటు ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని సోషలిస్టు పార్టీ(ఇండియా) తెలంగాణ అధ్యక్షురాలు ఆర్.సుభద్రారెడ్డి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద సోషలిస్టు పార్టీ, రాంమనోహర్ లోహియా విచార్‌మంచ్ సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సుభద్రారెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లగా దేశంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. వాటిని నివృత్తి చేయడానికి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. ధర్నాలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.నూరుల్ అమీన్,


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

ఉపాధ్యక్షుడు పి.గోపాల్, రమేష్ నాయుడు, కోశాధికారి హన్మంతరావు, కార్యదర్శి ఖలీద్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతా నాయుడు, రాష్ట్ర నాయకుడు రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## కులగణనతో బహుజనులకు సమానత్వం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కుల గణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. అంతకుముందు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఓంకార్ భవన్ వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం సూర్యప్రకాశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 93 శాతం బహుజన ప్రజలకు అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలంటే కుల గణన తప్పదన్నారు. కార్యక్రమంలో ఏపీ కన్వీనర్ మాల్యాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, ఎంసీపీఐయూ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఉపేందర్‌రెడ్డి, కె.పర్వతాలు, వనం సుధాకర్, నూనె వెంకటస్వామి, సిద్ధిరాములు, వస్కుల మట్టయ్య పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీ నెరవేర్చాలి

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో తక్షణమే కులగణన చేపట్టాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనతో అసమానతలు తొలగుతాయన్నారు. కార్యక్రమంలో బీసీ దళ్ నేతలు సతీశ్ గౌడ్, మహేందర్, సాయి, వెంకట్ పాల్గొన్నారు.



నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్ దీపాల అలంకరణతో ఆకట్టుకుంటున్న కాచిగూడ రైల్వే స్టేషన్

## జీవీఆర్ అకాడమీ విద్యార్థులకు 27 పతకాలు

కాచిగూడ: కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన కరాటే కిలాడీ సిరీస్-1 పోటీల్లో కాచిగూడ జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు 27 పతకాలు సాధించారు. మహిళా విభాగంలో ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను జి.అమృత రెడ్డి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం కాచిగూడ అకాడమీలో హైలు శాఖ ప్రిన్సిపాల్ జి.రత్నం, సీనియర్ అడ్వకేట్ అశోక్ ఆనంద్‌కుమార్, అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు కరీం, దీప్తి, గోపాలకృష్ణ, సవిత, పృథ్వి, సురేందర్, విజయ్‌కుమార్, కాశీశ్వర్ బాబు పాల్గొన్నారు.

## 'నగర ప్రజల' మేనిఫెస్టో విడుదల



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని మానవ హక్కుల వేదిక జాతీయ సమన్వయకర్త ఎస్.జీవన్‌కుమార్ అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నగర ప్రజల మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవన్ కుమార్ మాట్లాడుతూ.. నగరంలోని మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలని కోరారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ.. అసంఘటిత కార్మికులకు పట్టణ ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ అనంత్, మీరా సంగమిత్ర, మంజుల, సైమా, పులి కల్పన, కన్నెగంటి రవి, ఫిరోజ్, ఇందిరా పాల్గొన్నారు.

### అలరించిన సంగీత విభావరి

చిక్కడపల్లి: నవకళా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగాన సభలో గురువారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. బీజేపీ ఈసీ మెంబర్ వంశీకృష్ణ ప్రతాప ముఖ్యఅతిథిగా హాజరై గాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ లోగోను ఆవిష్కరించారు. నిర్వాహణ సంస్థ అధ్యక్షుడు ఉమేశ్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు సౌభాగ్యలక్ష్మి, వినోద్‌కుమార్‌గౌడ్, శ్రీధర్, రేణుకా ప్రభాకర్, రమణారెడ్డి, శశికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజశ్రీ, లలిత, వేణుమాధవ్, ప్రణీత పాల్గొన్నారు.

# ఓటే ఆయుధం

కాచిగూడ: ఓటింగ్ ప్రక్రియలో యువత కీలక పాత్ర పోషించాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు పేర్కొన్నారు. బీజేవైఎం అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ కె.సునిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పుర బీజేపీ నగర కార్యాలయం వద్ద 'నమో నవ యువ ఓటర్ల సమ్మేళనం' నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌతమ్‌రావు మాట్లాడుతూ.. విద్యావంతులైన యువత ఓటింగ్‌లో పాల్గొంటేనే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విద్యార్థులు, యువకులు, ఓటు హక్కులేని వారికి అవగాహన కల్పించి ఓటర్లుగా నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాదాపు 500 మంది యువత, బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్‌యాదవ్, పార్టీ నేతలు ఎ.యశ్వంత్, శ్యామ్‌రాజ్, ప్రవీణ్, శ్రీధర్, సంతోష్, ఎస్ఎస్.రెడ్డి, జగన్, బాలు, బిట్టు, రాజేశ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

● సుందరయ్య విజ్ఞాన కేంద్రం: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్ అన్నారు. గురువారం సుందరయ్య


సమ్మేళనంలో మాట్లాడుతున్న గౌతమ్‌రావు

విజ్ఞాన కేంద్రంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కార్పొరేటర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో 'ఈవీఎం హటావో.. భారత రాజ్యాంగం బచావో' పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ.. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరికి ఓటు వేస్తున్నాం? ఎందుకు ఓటు వేస్తున్నాం? అని ఆలోచించాలని సూచించారు. అనంతరం 'ఈవీఎం హటావో.. భారత రాజ్యాంగం బచావో' కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు బండికింద సింగరయ్య గౌడ్, మంచాల వెంకటస్వామి, ఎస్.యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి, జగదీశ్, రాజేశ్ పాల్గొన్నారు.

● అంబర్‌పేట: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని జీహెచ్ఎంసీ సర్కిల్-16 డీఎంసీ


పోటీలను పరిశీలిస్తున్న డీఎంసీ మారుతీ

మారుతీ దివాకర్ సూచించారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్‌పేట, నల్లకుంట ప్రాంతాల్లో ఓటర్లను చైతన్య పరిచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

● సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డాక్టర్ ఆర్.విజయేందర్‌కుమార్ అన్నారు. ఓటర్స్ డేను పురస్కరించుకొని గురువారం అంబేడ్కర్ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయేందర్‌కుమార్ మాట్లాడుతూ.. ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఉండాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటును ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీనివాస్ వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే

కాచిగూడ: అన్నదానం మహా పుణ్యకార్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత కాపర్తి శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి గురువారం కాచిగూడలో జరిగింది. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నేత దాత్రిక్ నాగేందర్ బాబ్జీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కాపర్తి శ్రీనివాస్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్, కె. సదానంద్, గులాబ్ శ్రీనివాస్, బబ్లూ, ఆంటో, రాజేశ్, శేషు, బుజ్జన్న, రాజు, మదన్, బాబుల్ రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### 28న జాతీయ ప్రతిభా పోటీలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా పోటీల కోసం సెలక్షన్స్-2024 నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, డైరెక్టర్, టీవీ కొరియోగ్రాఫర్ ఇ.సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ తెలిపారు. ఈనెల 28న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ జాతీయ స్థాయి పోటీలకు సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ఫైనల్‌కు ఎంపికైన వారికి జాతీయ స్థాయిలో ఢిల్లీలో ప్రతిభా పోటీలు జరుగుతాయన్నారు. ఈ నెల 27వ తేదీ లోపు పేర్లను నమోదు చేసుకోవాలని, సమాచారం కోసం ఫోన్ 96523 47207లో సంప్రదించాలని కోరారు.

### రిపబ్లిక్ డే స్ఫూర్తిని చాటేలా..

అంబర్‌పేట: గణతంత్ర వేడుకల స్ఫూర్తిని చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ప్రేమ్‌నగర్‌లోని హైమావతి పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల నిరంజన్ తెలిపారు. గురువారం పాఠశాలలో గణతంత్ర వేడుకల కోసం సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు.

### రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



కాచిగూడ: గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎం.చిమ్నా నాయక్ తెలిపిన వివరాలు... దాదాపు 30 ఏళ్ల ఉన్న వ్యక్తి బుద్వేల్-శివరాంపల్లి రైల్వేస్టేషన్ల మధ్య బుధవారం అర్ధరాత్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### బీజేపీ సీనియర్ నాయకుడి మృతి

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఎం.సత్తయ్య గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతిపై బీజేపీ సీనియర్ నాయకులు శేషసాయి, పలువురు సంతాపం తెలిపారు.

### కాంగ్రెస్ బలోపేతానికి కృషి

చిక్కడపల్లి: ముషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ అన్నారు. ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి నియోజకవర్గాల బూత్‌లెవల్ కమిటీ సభ్యుల సమావేశానికి కెన్నడీతో పాటు సుబ్బారావు, హాఫీజ్, దినేశ్, శ్రీనివాసరావు, జగదీశ్, నర్సింగ్‌రావు ఉన్నారు.

## యువత చేతిలో దేశ భవిష్యత్తు

ముషీరాబాద్: యువత చేతిలో దేశ భవిష్యత్తు ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు అన్నారు. గురువారం ముషీరాబాద్‌లో నమో నవమత్ దాత సమ్మేళన సభ స్థానిక బీజేవైఎం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పూస రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోదీని మరోసారి గెలిపించి దేశాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలని యువతకు సూచించారు. ఈసమ్మేళన సభను ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో బీజేవైఎం మహంకాళీ జిల్లా అధ్యక్షుడు మద్దూరి


మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు

శివాజీ, బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం నవీన్, కార్పొరేటర్లు సుప్రియా నవీన్‌గౌడ్, పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, బీజేవైఎం నాయకులు రాజ్‌కుమార్, శక్తిసింగ్, బిజ్జి కనకేశ్ కుమార్, సురేశ్‌కుమార్, బాలకృష్ణ, కిషోర్, శివకృష్ణ ఉన్నారు.

## రహదారుల సమగ్రాభివృద్ధికి కృషి


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

అంబర్‌పేట: నియోజకవర్గంలో రోడ్ల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. గురువారం అంబర్‌పేట్ డివిజన్ బాపునగర్‌లో రూ.7.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం స్థానికంగా పర్యటించగా.. డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలికల దినోత్సవం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అంబేడ్కర్ లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సృజన మాట్లాడుతూ.. బాలికలు, మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో


మొక్కలకు నీళ్లు పోస్తున్న సృజన

విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముదిగొండ భవానీ, పాఠశాల ప్రిన్సిపాల్ విఠలాచారి, డాక్టర్ విజేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ పి.మాధవి, కుమారస్వామి పాల్గొన్నారు.

### తృతీయ ఉత్తమ లఘు చిత్రంగా 'దేవుడు'

కాచిగూడ: పిన్ టీవీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ దశాబ్ద కాలంలో నిర్మించిన 79 లఘు చిత్రాల పోటీలు నిర్వహించగా.. తృతీయ ఉత్తమ లఘు చిత్రంగా దేవుడు ఎంపికై ంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత కె.ధర్మారావు గురువారం తెలిపారు. ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు పర్యవేక్షణలో ఏడుకొండలు దర్శకత్వంలో భానుశ్రీ కళ్యాణ చక్రవర్తి ఫిలింస్‌పై కె.ధర్మారావు 'దేవుడు' లఘు చిత్రం నిర్మించారు. ఈ సందర్భంగా పిన్ టీవీ అధినేత అఖిల్‌రెడ్డి చిత్ర నిర్మాత ధర్మారావుకు అవార్డుతో పాటు ఐదు వేల నగదు, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో మల్లయ్య చారి, కె.ధర్మారావు, ఏడుకొండలు, గౌతమ్, ప్రసాద్, యస్.రాజు, పి.చంద్రశేఖర్, డాక్టర్ పి.విజయ్‌కుమార్, పి.నాగమోహన్ రావు పాల్గొన్నారు.

### ఫుట్‌పాత్ పనుల పరిశీలన

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ తెలిపారు. గురువారం డివిజన్‌లో చేపడుతున్న ఫుట్‌పాత్‌ల నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ ఏఈ అబ్దుల్ సలాం, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, నేతలు ప్రశాంత్, ఆకుల అభిషేక్, నతీశ్, అక్షయ్ పాల్గొన్నారు.

### కోదండరామ్‌ను కలిసిన నాయకులు

ముషీరాబాద్: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్‌ను ముషీరాబాద్ నియోజకవర్గ తెలంగాణ జన సమితి ఇన్‌చార్జి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కోదండరామ్‌ని కలిసిన వారిలో జేఏసీ నాయకులు భైపాల్‌రెడ్డి, సుధాకర్, మెరుగు శ్రీనివాస్, జశ్వంత్ ఉన్నారు.



## శాకాంబరిగా శారదాంబ..



పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం నల్లకుంటలోని శంకరమఠం భక్తులతో పోటెత్తింది. శారదామాతను శాకాంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలతో పాటు చండీహోమం నిర్వహించారు. వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. – నల్లకుంట

### 'ఫైర్ సేఫ్టీ' శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ ఫైర్ అండ్ సేఫ్టీ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ అండ్ హెల్త్ సేఫ్టీ, హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సులకు ఆ సంస్థ దరఖాస్తులు స్వీకరిస్తోంది. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆ సంస్థ డైరెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ అభ్యర్థులు అర్హులు. ఫిబ్రవరి 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 97014 96748, లేదా వెబ్‌సైట్: www.ncttindia.com సంప్రదించవచ్చు.

### మహాయాగానికి హాజరైన మంత్రి పొన్నం

కవాడిగూడ: సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవాల సందర్భంగా శ్రీ సిద్దేశ్వరి పీఠం కుర్తాళం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కోటి ప్రత్యంగిరా మహాయాగం గురువారంతో ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సరస్వతి బ్రహ్మదేవ కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సౌందర్య లహరి పారాయణం, స్వామీజీ ఆశీర్వాద పూర్వక అనుగ్రహభాషణం భక్తులను అలరించింది. కార్యక్రమంలో రమ్యానంద భారతిస్వామి పీఠం కోఆర్డినేటర్ శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాచర్ల శశిభూషణ్ పాల్గొన్నారు.

### అనసూయమ్మ సేవలు చిరస్మరణీయం

కాచిగూడ: శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి వ్యవస్థాపకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు స్వర్గీయ కానుల అనసూయమ్మ సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. కాచిగూడలోని మున్నూరు కాపు భవన్, మ్యాడం అంజయ్య హాల్‌లో అనసూయమ్మ సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి.. ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు భూరం శంకర్, ప్రొఫెసర్ అఖిల్ కుమార్, ప్రొఫెసర్ ఎస్.సూర్యప్రకాశ్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, కట్టెల సుభాష్, మించు ఆనందరావు, ఉద్దాడి చిత్తరంజన్ రావు, మార్గం విజయ్ కుమార్, హరిబాబు, బంధు మిత్రులు, అనసూయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### బస్తీ దవాఖానా పరిశీలన

కాచిగూడ: బస్తీ దవాఖానాల్లో ప్రజలకు అవసరమైన మందులు, షుగర్ టెస్ట్ చేసే పరికరాలు అందుబాటులో ఉంచాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్‌యాదవ్ సూచించారు. గురువారం మౌలానా ఆజాద్‌నగర్ బస్తీలోని బస్తీ దవాఖానాను ఆమె పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న సేవలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కౌశిక్, కీర్తి, బీజేపీ నేతలు సుభాష్ పటేల్, బి.భీమ్‌రాజ్, ఎస్.రవియాదవ్, భరత్, శ్రీనివాస్, ఆర్.సంతోశ్ పాల్గొన్నారు.

### శుభాకాంక్షలు

నల్లకుంట: తెలంగాణ ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ అడ్వైజర్‌గా హర్కార్ వేణుగోపాల్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకొరి చంద్రశేఖర్‌రావు, అధ్యక్షుడు వి.బల్వంతరావు, ప్రధాన కార్యదర్శి వి.రాజ్‌మోహన్, అమిత్ దేశ్‌పాండే, కోశాధికారి వి.అశోక్, కార్యవర్గ సభ్యులు రుక్మిణి, శ్రీనివాస్ రావు తదితరులు వేణుగోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### ఝాన్సీని పరామర్శించిన బీజేపీ నేతలు

కాచిగూడ: విద్యార్థులకు సంఘీభావంగా వెళ్లిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీతో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు కె.గీతామూర్తి అన్నారు. పోలీసుల చర్యతో తీవ్రంగా గాయపడిన ఓజోన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను గురువారం మహిళా మోర్చా ప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా గీతామూర్తి మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వ విద్యాలయ భూములను ప్రభుత్వపరం చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ఝాన్సీని పరామర్శించిన వారిలో బీజేపీ నేతలు గీతారెడ్డి, పద్మ ఉన్నారు.

### బాలికలకు వ్యాస రచన పోటీలు

ముషీరాబాద్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్సో కమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవ భారత్ లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గురువారం భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఈ కార్యక్రమం జరిగింది. పోటీల్లో విజయం సాధించిన బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం ఇప్సో కమలాకర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ ప్రతినిధులు సందీప్, జ్యోతి రాజు, శోభ, స్వరూపా రాణి పాల్గొన్నారు.

### బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలి

కాచిగూడ: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నింబోలిఅడ్డా, మోతీమార్కెట్‌లోని బీసీ మహాసభ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన టికెట్లు ఇవ్వకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో 120కి పైగా బీసీ కులాలు ఉంటే.. అందులో అత్యధిక కులాలకు నేటికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం అందలేదన్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు కృష్ణ, ప్రదీప్ గౌడ్, భూషణ్, భాస్కర్, డాక్టర్ ప్రశాంత్, కిషోర్ పాల్గొన్నారు.